## పోగోట్టుకున్న బాధితులకు ఫోన్లు అప్పగింత



**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 2, ప్రభాత వార్త:** పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ పోగోట్టుకున్న పది మంది బాధితులకు ఫోన్‌లు వెతికిపెట్టి తిరిగి అప్పగించిన సంఘటన బుధ వారం చోటుచేసుకుంది.సీఐ రాజు వర్మ తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. ఇటీవల కొంత కాలంగా పలువురు బాధితులు తమ సెల్‌ఫోన్లను బస్సుల్లో, మార్కెట్లో ఇతరరత్రా ప్రదేశాల్లో పోగోట్టుకోగా తమ ఫోన్‌లు పోయినట్లు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌ను ఉపయోగించి సెల్‌ఫోన్లను వెతికిపట్టుకుని బాధితులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అప్పగించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



కేశంపేట మండల కేంద్రం ప్రైవేట్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న విద్యార్థినులు

# గాంధీజీకి ఘన నివాళి

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్



గాంధీజీకి నివాళులర్పిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** భారత జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి సామరస్యం ద్వారా ఏ సమస్య అయినా పరిష్కరించుకోవచ్చని స్వచ్ఛతకు పేరుగాంచిన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ హాల్‌లో జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...మహాత్మా గాంధీ చెప్పిన విధంగా పట్టణంలో స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పట్టణా,గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలు విరివిరిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు.గాంధీజి ప్రపంచా నికే ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుధీర్,ఆర్‌డిఓ వాసు చంద్ర, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీసు కార్యాలయంలో..**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి ఎస్పీ నారాయణ రెడ్డి పూలమాలలు వేసి నివాళుర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... గుజరాత్ రాష్ట్రంలో ఓ సామాన్య కుటుంబంలో పుట్టిన మహాత్మ గాంధీజి తెల్లదొరలను శాంతి, అహింస అనే ఆయుధాలతో తరిమి కొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారని ఈ సమయంలో యావత్ భారతావని అంతా అతని శాంతియుత పోరాటానికి మద్దతు పలికిందని కోట్లాది మంది జనాలు ఆయన వెంట నడిచారని ఈ సందర్భంలోనే ఆయన విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు.అలాంటి మహోన్నత వ్యక్తికి స్వాతంత్ర్యం రాకముందు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయి.అయినా వాటన్నింటని అధిగమించి మహాత్ముడు ఓ వ్యకినత నుండి మహాశక్తిలా మారాదు. బ్రిటీష్ వారు మన దేశం నుండి వెళ్లిపోయేందఉకు సహాయ నిరాకరణ ఉద్యమం,ఉప్ప సత్యాగ్రహం,స్వదేశి వంటి ఉద్యమాలు ఎన్నో చేశారు. భారత దేశం గర్వించదగిన మహనీయులలో మహాత్మా గాంధీ ఒకరు, భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్య అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజి ఎంచుకున్న శాంతి,అహింస మార్గం భారతీయులకే కాదు యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచింది.కావున ప్రతి ఒక్కరూ మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి,ఆర్ఐ దేవిడ్,ఎస్ఐలు ,ఆర్ ఎస్ఐలు,డిపిఓ సిబ్బంది,ఏఆర్,క్యూఆర్‌టి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట మండలం తూంకుంటలో..**

**శామీర్‌పేట, అక్టోబరు 2, ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని సింగాయిపల్లిలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగ విగ్రహంకు చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు,కౌన్సిలర్ కె.సురేశ్‌లతో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆర్.శ్రీనివాస్ యాదవ్, ఆనంద్, శివ, సంతోష్, వెంకటేశ, భాను పాల్గొన్నారు.

తూంకుంట మున్సిపల్ ఆఫీస్‌లో చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు,కమిషనర్ వెంకటగోపాల్, కౌన్సిలర్ బి.రాజుయాదవ్, మాజీసర్పంచు ఎద్దు నాగేశ్, పలువురు నాయకులు పాల్గొని మహాత్మాగాంధీ జయంతి సందర్భంగ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగ శామీర్‌పేట, బొమ్మరాసిపేట్ గ్రామాల్లోనూ జాతిపిత మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాల్లో కమిషనర్ వెంకట గోపాల్, పలువురు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు



గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు.పాల్గొన్న కౌన్సిలర్ కె.సురేశ్

## ఘనంగా తొలి బతుకమ్మ పండగ

**ఘట్‌కేసర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో బుధవారం బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దంపట్టే తొలి బతుకమ్మ పండగ చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతూ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, కొమ్మిడి అనురాధ, సల్లూరి నాగ జ్యోతి, చిల్యూరి హేమలత, బర్ల శశికళ, బండారి వసంత, కోఆప్షన్ సభ్యురాలు పల్లె అరుణ, మాజీ సర్పంచులు వేముల మమత, భైరు రమాదేవి, నక్క వరలక్ష్మి, చిలుగూరి మంగమ్మ, నిరుడి గీత, మాజీ ఎంపిటిసి సభ్యురాలు కందుల సరళ, సగ్గు అనిత, మామిండ్ల సరిత, దంతాల అన్నపూర్ణ, మహిళా ప్రజాప్రతినిధులు బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్నారు.అనంతరం స్థానిక చెరువులు, కుంటలు, వాగుల్లో బతుకమ్మలను సాముహికంగా నిమజ్జనం చేశారు.



కొండాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**మేడ్చల్‌లో..**

**మేడ్చల్, అక్టోబర్ 2. ప్రభాతవార్త :** తెలంగాణలో అత్యంత ప్రాముఖ్యతతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శణంగా నిర్వహించే బతుకమ్మ పండుగను మహిళలు మేడ్చల్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంగిలి పూల పతుకమ్మతో బుధవారం పండుగను నిర్వహించి మహిళలు పెద్ద ఎత్తన బతుకమ్మను ఆడారు. మేడ్చల్ పట్టణం, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి, మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో పండుగను జరుపుకుని అనంతరం బతుకమ్మలను స్తానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.



మేడ్చల్ మున్సిపాలిటీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## గాంధీ మార్గంలో నడుచుకోవాలి
### మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 2. ప్రభాతవార్త :** గాంధీ చూపిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో బుధవారం నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని మైసమ్మగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అహింసా మార్గంలో ఉద్యమాన్ని చేపట్టి, సత్యాగ్రహ దీక్షతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీదుకు గాంధీ నేటి సమాజానికి ఆదర్శప్రాయుడని అన్నారు. మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, బాల్‌రాజ్, పెంటయ్య, వీణ సురేందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు దేవేందర్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, మేడ్చల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, గుండ్లపోచంపల్లి మున్సిపల్, మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ గౌడ్, భాస్కర్ యాదవ్, నాయకులు జనార్ధన్‌రెడ్డి, సత్తిరెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహా గొప్పది : ఏసిపి



రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన ఏసిపి రాములు,తదితరులు

**శామీర్‌పేట, అక్టోబరు 2, ప్రభాతవార్త**

రక్తదానం మహాగొప్పదని, ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని, లైఫ్ సేవర్ ఆర్గనైజేషన్ సభ్యులు ప్రతి ఏటా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని పేట్‌బషీరాబాద్ ఏసిపి రాములు అన్నారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని పేట్‌బషీరాబాద్ ఏసిపి రాములు విచ్చేసి ప్రారంభించగా, దీనిలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు పాల్గొని రక్తదానం చేశారు. దీనిలో సిఐ విజయవర్ధన్, మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్, కౌన్సిలర్లు పి.నర్సింగ్‌రావుగౌడ్, కె.సురేశ్‌లు పాల్గొన్నారు. ఈ శిబిరం లో పేట్‌బషీరాబాద్ ఎస్ఐ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పి.నర్సింగ్‌రావుగౌడ్, కె.సురేశ్, రామాలయ మాజీ చైర్మన్ డి.గోపాల్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు పి.నర్సింహ్మారెడ్డి, బి.నర్సింగ్‌రావు, నాయకులు ఆర్.నాగరాజుగౌడ్, కె.నాగేశ్‌గౌడ్, మున్సిపల్ డిఇఇ సునీత, మేనేజర్ శ్రవణ్‌కుమార్, లైఫ్ సేవర్ ఆర్గనైజేషన్ సభ్యులు ఎన్.వెంకటేశ, ఎస్.కరుణాకర్‌రెడ్డి, ఎస్.నరేందర్‌గౌడ్, జి.శ్రీనివాస్‌రెడ్డి, డి.నర్సింగ్‌గౌడ్, టి.ప్రవీణ్‌కుమార్, పి.రాజశేఖర్‌గౌడ్, జె.వెంకటేశ, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, జవాన్లు, సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు ఇవ్వాలని ,ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో ఒక అర్భన్ వార్డు, గ్రామపంచాయతీని పైలేట్ ప్రాజెక్ట్‌గా సర్వే బృందాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కాన్ఫరెన్సు హాలు నుండి మాట్లాడుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పర్యవేక్షక బృందాలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ ,సుధీర్ ,ట్రిని కలెక్టర్ ఉమా హారతీ ,ఆర్‌డిఓ వాసుచంద్ర నాలుగు నియోజవర్గాల మున్సిపల్ కమిషనర్లు మర్పల్లి, యాలాల్,దోమ మండలాల ఏంపిడిఓల కు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఏర్పాటు చేసిన బృందాలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని శిక్షణకు ఎంపిక చేసిన సిబ్బంది అందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ బృందాలు క్షేత్రస్థాయిలో సర్వేను ప్రారంభించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు డిజిటల్ కార్డుకు సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ క్రింద వార్డు,గ్రామపంచాయతీలలో పూర్తి స్థాయిలో కుటుంబ డిజిటల్ కార్డుకు సంబంధించిన పరిశీలన మొత్తం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా ఈ అంశాన్ని అదనపు కలెక్టర్‌లు, ఆర్‌డిఓ లు సమన్వయంతో చేయాలని అన్నారు.కుటుంబ డిజిటల్ కార్డు కోసం ఏర్పాటు చేసిన వారికి శిక్షణను ఇచ్చామని అన్నారు.ప్రజలు అందుబాటులో ఉండే సమయంలో సర్వేకు వెళ్లే విధంగా ప్లాన్ చేసుకోవాలని తెలిపారు. కుటుంబ సర్వే అంగన్‌వాడీ టీచర్లకు తెలిసి ఉంటుందని వారి సహకారం తీసుకోవాలని కుటుంబ ఫోటో ఎక్కడ కూడా మిస్ కాకుండా చూసుకోవా లని డేటాలో పూర్తి వివరాలు ఉండేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమానికి జూమ్ కాన్ఫరెన్సు ద్వారా జిల్లా అధికారి డి.దివ్యా హాజరై సజావుగా నిర్వహిఇంచేందుకు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో సబ్ కలెక్టర్ తాండూరు ఉమా శంకర్ ప్రసాద్, ఎంపిడివోలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

## ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో రోడ్లను శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 2. ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించి, ఆరోగ్యంగా జీవించాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని బుధవారం రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే రోగాలు దరి చేరవని, ఆరోగ్య జీవనానికి నాంధీ పరిశుభ్రత అని అన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టల్లో వేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. ఎవరి ఇంటి వద్ద వారు పరిశుభ్రత పాటించి స్వచ్ఛ మున్సిపాలిటీ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, పెంటయ్య హేమంత్‌రెడ్డి, బాల్‌రాజ్, కో ఆప్షన్ సభ్యులు జయశ్రీ జనార్ధన్‌రెడ్డి, దేవేందర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సంజీవ గౌడ్, బుచ్చయచారీ, సత్తిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్‌లో ఘనంగా సేవా పక్షం కార్యక్రమం

**మేడ్చల్, అక్టోబర్ 2. ప్రభాతవార్త :** మేడ్చల్‌లో బిజెపి నాయకులు సేవా పక్షం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం పురస్కరించుకుని చేపట్టిన సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా 15 రోజులుగా మేడ్చల్ బిజెపి నాయకులు వివిద కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా గాంధీ జయంతి, లాల్‌బహాదూర్ శాస్త్రి జయంతి సందర్బంగా మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి గ్రామంలో వారికి విగ్రహలకు బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమ అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు గ్రామంలో అమ్మ పేరున మొక్కలు నాటి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సేవా పక్షం జిల్లా కన్వీనర్ జగన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, హంసరాణి, బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు అంజనేయులు, ప్రధాన కార్యదర్శులు ప్రేమ్‌దాస్, శ్రీకాంత్, మేడ్చల్ రూరల్ మండల ఇంచార్జ్ శ్రీనివాస్, నాయకులు కిషన్ రావు, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఈశ్వర్, హరిబాబురెడ్డి, రాజు, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



అత్వెల్లిలో మొక్కలు నాటుతున్న మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

## లాల్ బహదూర్ శాస్త్రి, గాంధీ జయంతి వేడుకలు

**మేడ్చల్, అక్టోబర్ 2. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో బిజెపి ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి, గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారి చిత్ర పటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, సరస్వతి మోహన్‌రెడ్డి, నాయకులు కిషన్, సురేష్, అంజనేయులు, శ్రీధర్, నవీన్, వినోద్, ప్రవీణ్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమావాస్య హోమం, పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**షాద్‌నగరు, ప్రభాతవార్త, అక్టోబరు 2 :** సనాతన ధర్మంలో అమావాస్య చాలా ముఖ్యమైనదిగా ప్రజలు పరిగణిస్తారు. షాద్‌నగర్ పట్టణంలోని రైతు కాలనీలో గల చారిత్రాత్మక, పురాతనమైన దేవాలయంలో ప్రతి అమావాస్య రోజున పెద్దఎత్తున పూజాది హోమం, ఆధ్యాత్మిక వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం అమావాస్య సందర్భంగా కోట మైసమ్మ దేవాలయంలో పట్టణ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, భాగ్యశ్రీ దంపతులు ప్రత్యేక అమావాస్య పూజలు, హోమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చా రు. అమ్మవారికి ప్రత్యేక నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట ఎక్సైజ్ సిఐ అశోక్, జర్నలిస్టు కేపీ, సీని యర్ నేత పటోళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక వైద్యులు నాగుల రాజ్‌కుమార్, అరటి యాదయ్య, దేవిగ్రాండ్ యజమాని దయాకర్ రెడ్డి, రైతు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మల్లేష్ గౌడ్, బుచ్చయ్య, వెంకట్ రెడ్డి, పెంటయ్య, గోపాల్‌రెడ్డి, పట్టణ యువ నాయకులు మధు, సంపత్, కాలనీ వాసులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వర్మికంపోస్టు యూనిట్లు వినియోగించుకోవాలి
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, అక్టోబరు 2, ప్రభాతవార్త** మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యర్థాలను కూడా మన జీవన ప్రమాణాలకు అనుగుణంగా మార్చుకొనే ప్రక్రియలు ఎన్నో వస్తున్నాయని అందులో భాగంగానే వ్యర్థాల నుండి ప్రయోజనాలు పొందే వర్మీ కంపోస్టు కోసం ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ డంపింగ్ యార్డు (ఫరూఖ్‌నగర్)లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కూరగాయల వ్యర్థాల నుండి వర్మీ కంపోస్ట్, కోళ్ల పెంపకం, చేపల పెంపకానికి ఉపయోగపడే దాణా తయారీ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రయోగాత్మకంగా మొదలుపెట్టారు. ఈ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ వర్మీ కంపోస్టులో నీటిలో కరిగే పోషకాలు ఉంటాయని, వీటిని వర్మీవాష్‌గా తీయవచ్చని, పోషకాలు అధికంగా ఉండే సేంద్రీయ ఎరువులు మరియయు మట్టి కండీషనర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## దసరా,బతుకమ్మ, వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే తలసాని


బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్,అక్టోబర్ 2 ప్రభాతవార్త:** ఈ సంవత్సరం తన పుట్టిన రోజు వేడుకలకు కార్యకర్తలు, అభిమానులు దూరంగా ఉండాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. తమ సోదరుడు తలసాని శంకర్ యాదవ్‌ను కోల్పోయినందున ఈ నెల 6వ తేదీన తన పుట్టిన వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకంగా నిలిచే పండుగలను ప్రజలు గొప్పగా, సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి బతుకమ్మ,దేవీ నవరాత్రుల పూజలు జరగనున్నాయన్నారు. 9 రోజుల పాటు జరిగే బతుకమ్మ, నవరాత్రి వేడుకలు ప్రశంతంగా ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కొలను లక్ష్మి, టీ.మహేశ్వరి, కురుమ హేమలత, మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణ గౌడ్, శేషుకుమారి, బిఆర్ఎస్ ఆయా డివిజన్ల అధ్యక్షులు గుర్రం పవన్‌కుమార్ గౌడ్, అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరిక్రిష్ణ, నాగులు, హన్మంత్‌రావ్, కొలను బాల్‌రెడ్డి, వెంకటేషన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ నగర్‌లో అన్నదానం చేసిన జంపనప్రతాప్


1వ వార్డు బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

**కంటోన్మెంట్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** అమావాస్యను పురస్కరించుకొని కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లోని శ్రీదేవీ నల్లపోచమ్మ అలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, హ్యూమన్ పౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాశ్ బాంటియాలు ప్రారంభించారు. ప్రతి అమావాస్యకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అలయకమిటీ ఎసభ్యులు అజిత్ కళ్యాణ్, ప్రేమ్ ముదిరాజ్, మారుతీ గౌడ్, జహింగీర్,అశోక్,రామారావు, నరిస్సంహ్మా, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు

**అత్తాపూర్ అక్టోబరు2,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్,గండిపేట్ మండలంలోని మూసి రీవర్ బెడ్‌లో నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న గృహ కుటుంబ యజమానులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ....డబుల్ బెడ్ రూమ్ మంజూరు పొందిన గృహ యజమానులకు వారి ప్రస్తుత నివాసం నుండి మంజూరు పొందిన డబుల్ బెడ్ రూమ్‌కు వెళ్లుటకు ,అవసరాల నిమిత్తం ప్రభుత్వం రూ.20వేల మంజూరు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.కావున ఈ విషయం మూసి నది రివర్ బెడ్ నివాసగృహ కుటుంబ యజమానుల గ్రహించాలని రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ,ఆర్‌డిఓ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గాంధీ జయంతి



**అత్తాపూర్ అక్టోబరు2,ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్‌లోని పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి రిజిస్ట్రార్ డాక్టర్ పి.రఘురాంరెడ్డి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు బోధన బోధనేతర,సిబ్బంది పాల్గొని మహాత్ముడికి నివాళులర్పించారు.


హైదరాబాద్ రెనుక్లబ్ ఆధ్వర్యంలో డెక్కన్ డర్బీ 2024 కార్యక్రమాల్లో పాల్గొన్న విజేతలకు అవార్డును అందిస్తున్న అతిథులు వై.గోపి రావు,ఆర్.సురేందర్ రెడ్డి,తదితరులు


అమావాస్య సందర్భంగా హిమయాత్ నగర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత శుభ్రతతో పాటు సమాజం ఆరోగ్యవంతంగా ఉండే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ అన్నారు. మంగళవారం జాతి పిత మహాత్మాగాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని బోరబండలోని ఎన్ఆర్ఆర్‌పురం సైట్4,5 సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగల్ అజాజ్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధగా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో స్వచ్చత యు కార్యక్రమంలో మొక్కలు నాటి స్వచ్ఛతపై స్థానికంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ విద్యారావు,తదితరులు పాల్గొన్నారు.


బోయిన్‌పల్లిలో మహాత్మగాంధీకి నివాళులర్పిస్తున్న జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు


5వ వార్డు గాంధీ నగర్‌లో గాంధీకి నివాళులర్పిస్తున్న బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు


మట్‌పోర్ట్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కంటోన్మెంట్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నివేదిత, మాజీ బోర్డు సభ్యురాలు అనితా ప్రభాకర్ తదితరులు


గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మేయర్


కార్మిక నాయకులు చింతల నాగరాజు తన నివాసంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కార్మికులతో కలిసి గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.


మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద



మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తున్న శ్రీశైలం యాదవ్


మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి


గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి


గాంధీకి నివాళులు అర్పిస్తున్న హన్మత్‌రెడ్డి


మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తున్న శేషుకుమారి


మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని.


ఎంజీ రోడ్డులో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న డా.కోట నీలిమ.


మహాత్మగాంధీకి నివాళులు అర్పిస్తున్న వల్లారపు శ్రీనివాస్ కుమార్ తదితరులు


అహింసా దినోత్సవం సందర్భంగా పారిశుద్య కార్మికులకు నూతన వస్త్రాలను అందించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు


నార్సింగి మున్సిపాలిటీలో గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి తదితరులు.


నివాళులు అర్పిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠాజైసింహ, ఎర్రం శ్రీనివాస్‌గుప్త


మాణికేశ్వరీనగర్‌లో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి


జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


గాంధీ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి తహసీల్దార్ రాములు ఇతర అధికారులు నివాళులర్పిస్తున్న దృశ్యం


మణికొండలో గాంధీ జయంతిని ఘనంగా జరుపుకుంటున్న ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి తదితరులు.


వట్టినాగులపల్లిలో గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నేతలు


నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్, డిఎంసి ఖాదన్‌మొయియుద్దీన్ తదితరులు


శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తున్న అసోసియేషన్ నాయకులు

# గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## పేద విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు


శంకర మఠంలో సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్కాలర్ షిప్‌లు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు.

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త :** ఎంతో మంది పేద విద్యార్థులకు చదువుకోసం, నిరుద్యోగ మహిళలకు కుట్టు శిక్షణ వంటి సేవా కార్యక్రమాలను సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేయడం ఎంతో అభినందనీయమని బొందాడ గ్రూప్ చైర్మన్, మానేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొందాడ రాఘవేంద్రరావు అన్నారు. సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్ 18వ వార్షికోత్సవ వేడుకలు మోతీనగర్ శంకరమఠంలో ఘనంగా నిర్వహించారు. 70ఏళ్ళకు పైబడిన పలువురు వయోవృద్ధులు పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరు 18ఏళ్ళ క్రితం సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఎంతో మంది దాతల సహకారంతో ప్రతి ఏటా అక్టోబర్ 2వ తేదిన వార్షికోత్సవం నిర్వహించి నిరుపేద విద్యార్థుల చదువు కోసం సాయం చేయడం అంతేకాకుండా వైద్యం ఉపాధి వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిరుపేద మహిళలకు కుట్టు శిక్షణ అల్లికలు, జూట్ బ్యాగుల తయారి వంటివి నేర్పించి కుట్టు మిషన్‌లను కూడా ఉచితంగా అందజేశారు. ఇందులో ముఖ్యంగా ఎస్ఎన్ భైరెడ్డి, సిఎస్ఆర్ మూర్తి, పిఎస్ మూర్తి, ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు, సీతారామయ్యలతో పాటు మరికొంత మంది ట్రస్ట్‌లో సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా భైరెడ్డి వనరులను సమకూర్చడంలో దాతల వద్ద విశేష కృషి చేస్తున్నారు. ప్రతి ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులు నోట్‌బుక్కులు, వివిధ పాఠశాలల్లో మౌళిక వసతులకు ట్రస్ట్ ద్వారా కృషి చేయడం జరుగుతుంది. అదేవిధంగా జిహెచ్ఎంసి కార్మికులకు కూడా వస్త్రాలు, వంట సామాగ్రి వంటి అందివ్వడం జరుగుతుంది. ఎంతోమంది పేద విద్యార్థులలు ఈ ట్రస్ట్ ద్వారా అందే స్కాలర్‌షిప్‌లతో వారి చదువును కొనసాగిస్తున్నారు.గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో దాదాపు 100మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్‌లను అందజేశారు.

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అమ్మ వారి ఆలయాలు ముస్తాబు

**బేగంపేట అక్టోబరు 2,ప్రభాతవార్త**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అమ్మవారి ఆలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి.జంట నగరాల పరిధిలోని అన్ని అమ్మ వారి దేవాలయాలతో పాటు దసరా శరన్నవరాత్రులు నిర్వహించేందుకు ఇప్పటికే మండపాల నిర్వహకులు అమ్మ వారి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు.సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో అమ్మవారి దసరా శరన్నవ రాత్రులను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తయ్యాయి.అలాగే బేగంపేట లోని శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి ఆలయం,మయూరి మార్గ్‌లోని శ్రీమహాలక్ష్మీ నల్లపోచమ్మ దేవాలయం,ప్రకాశంనగర్‌లోని శ్రీ భూలక్ష్మి దేవాలయం ఇలా అన్ని ఆలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి.దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో అందంగా అలంకరించడంతో పాటు వివిధ రకాలైన పూలతో సుందరంగా ముస్తాబు చేసారు.అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా ఆలయాల అధికారులు నిర్వహకులు ముందస్తు ఏర్పాట్లు చేసారు.అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తుండటంతో అమ్మ వారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలు,మండపాలకు తరలి రానున్నారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో మహిళలు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు రోజుకో రూపంలో కనిపించే అమ్మవారిని కన్నులారా వీక్షించి తరించనున్నారు.

# మద్యపాన నిషేదంపై శపథం

**అత్తాపూర్ అక్టోబరు2,ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అత్తాపూర్ డివిజన్ హైదరగూడ వాసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. శుభకార్యాలలో,దావత్‌లలో మద్యపానాన్ని నిషేదిస్తూ తీర్మానించారు.అన్ని సామాజిక వర్గాల ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు,స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు సమిష్టిగా దావతులలో మద్యపానం జోలికి వెళ్లరాదని,నిర్వాహకులు మద్యం సర్వ్ చేయరాదని శపథం చేశారు.పెళ్లిళ్ల డిన్నర్ల వంటి శుభకార్యాలు, దావత్‌లలో బహిరంగంగా మద్యపానం సేవించడం వల్ల మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని యువతరంపై దుష్ప్రభావం చూపుతోందని రాజకీయ పార్టీల నాయకులు స్వచ్చంద సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు ఇది సమాజంపై కూడా చెడు ప్రభావం చూపుతోందని వక్తలు అన్నారు.ఆర్థిక స్తోమత ఉన్న దనవంతులు దావత్‌లో మద్యపానం పంపిణీ చేయడం వల్ల ఆర్థిక స్తోమత లేని పేద మధ్య తరగతి వాళ్లు కూడా అదే దారిలో వెళ్లి ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని విచారం వ్యక్తం చేశారు.దావతులలో మందు బంద్ చైతన్య ఉద్యమం అత్తాపూర్ హైదర్‌గూడ నుంచి



ప్రారంభమైందని మొదట రంగారెడ్డి జిల్లాలో ఈ నిషేదం అమలుకు ఉద్యమిస్తామని శపథం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు కొలను సుభాష్ రెడ్డి,మేడం రామేశ్వర రావు,నారగూడెం మల్లారెడ్డి,మొంద్ర కొమురయ్య,వనం నరసింహా,చిట్టిగారి చిన్న నరేందర్,రాజ్ కుమార్,కార్పొరేటర్ సంగీత ,మాజీ కౌన్సిలర్ రవీందర్,రణభక్త సమాజం అధ్యక్షుడు మొంద్ర నరసింహా,బర్ల మల్లారెడ్డి,కొలను సుధాకర్,సాబాద విజయ్,శేఖర్ రెడ్డి,సామాజిక కార్యకర్త జర్నలిస్టు మేడం మధుసూధన్,రావుల జంగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దేవాలయంలో చండిహోమం


అన్నదానం చేస్తున్న భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

**బేగంబజార్, అక్టోబర్ 2ప్రభాతవార్త:** కోఠి బ్యాంక్‌స్ట్రీట్‌లైన్‌లోని చారిత్రాత్మకమైన నల్ల పోచమ్మ అమ్మ వారి దేవాలయంలో చండిహోమం,యజ్ఞపూజలను నిర్వహించారు.ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులుఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఈకార్యక్రమంలో సేనా ప్రతినిధులు శ్రీకాంత్,ప్రభు,రవి,విఠల్,అశీష్ తదితరులు పాల్గొన్నారు.కాగా పెద్దల అమావాస్య కావడంతో బుధవారం తెల్లవారు జామునుంచే పలు దేవాలయాలు,గోశాల వద్ద అన్నదానాలు, పండ్లు,పలహారాలు పేదలకు అందచేశారు.

## ప్రజల మన్ననలు అందుకున్న అధికారి శ్రీధర్‌గౌడ్

### - నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి


నార్సింగి టిపిఓ శ్రీధర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి, సిబ్బంది.

**నార్సింగి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** నార్సింగి మున్సిపల్ టిపిఓ శ్రీధర్‌గౌడ్ బుధవారం పదవీ విరమణ పొందారు. ఆయనకు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి, సిబ్బంది ఘనంగా వీడ్కోలు తెలిపారు. అందరూ పుష్పగుచ్చాలిచ్చి శేష జీవితం ఆనందమయంగా, ఆరోగ్యంగా ఉండాలి కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని, ఎక్కడ పని చేసినా అంకిత భావంతో పని చేసి ప్రజలకు మేలు జరిగేలా చూడాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. నార్సింగిలో మూడేళ్లుగా టిపిఓగా పని చేసిన శ్రీధర్‌గౌడ్ తన పనితీరుతో ప్రజల మన్ననలు అందుకున్న అధికారిగా గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యకమంలో మేనేజర్ యోగేష్, టిపిఎస్ హారిక, సిబ్బంది ముంగి మధు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శంషాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 2 :** షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని శంకరాపురం జిమ్స్ ఫీడర్ల పరిధిలో గురువారం విద్యుత్ సరఫంలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11.00 గంటలనుంచి మధ్యాహ్నం 3.00గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శంకరాపురం తొండుపల్లి సుభాషన గ్రీన్ కనెక్ ఫ్యాక్టరీ ఓంకార్ ట్రాన్స్ పోర్టు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## పెద్దేముల్‌లో డ్యామేజ్‌కు గురైన గాంధీ విగ్రహం

### విగ్రహం ఏర్పాటుకు ముందుకు వచ్చిన జితేందర్‌రెడ్డి

**పెద్దేముల్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** సుమారు 70 సంవత్సరాల క్రితం పెద్దేముల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాత్మగాంధి విగ్రహండ్యామేజ్‌కు గురైంది. గాంధి విగ్రహం మొత్తం బీటలు వారి పెచ్చులు ఊడుతున్నాయి. బైండింగ్ వైర్ సహాయంతో గాంధిజీ విగ్రహం నిలబడటంఆశ్చర్యానికి గురి చేస్తోంది. బుదవారం మహత్మగాంధి జయంతిని పురస్కరించుకొని వేడుకలలో పాల్గోనడానికి వచ్చిన తాండూరు మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్ జితేందర్‌రెడ్డి చలించిపోయారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడి విగ్రహన్ని చూసి భావోద్వేగానికి గురయ్యారు. గాంధివిగ్రహన్ని ఏర్పాటు చేస్తానని తాను ముందుకు వచ్చాడు. ఈ సందర్బంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహత్మగాంధి అడుగు జాడలలో నడవవలసినమనందరం గాంధి విగ్రహన్ని ఏర్పాటు చేయకపోవడం బాధకరమని అన్నారు. 2025 జనవరి 26 వరకు ఇదే స్థానంలో మహత్మగాంధి విగ్రహన్ని తనస్వంత ఖర్చులతో ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

**ఆదిభట్ల అక్టోబరు 2,ప్రభాతవార్త :** కొంగరకలాం గ్రామంలో మామిడి తోటలో ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఆదిభట్ల ఇన్స్‌పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం...ప్రవీణ్ కుమార్ (20) అతని సోదరులు జీవనోపాధికి హైదరాబాద్ వచ్చి సెంట్రింగ్ యార్డులో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు.నాలుగు రోజుల క్రితం సెల్‌ఫోన్ విషయంలో అన్నదమ్ములు ఇద్దరికి గొడవ జరగడంతో అక్కడి నుండి పనిచేసే స్థలానికి వెళ్లిపోయారు.అనంతరం బుధవారం ఉదయం 8:30 గంటల నుండి 11:30 గంటల మధ్య క్లాత్ బెల్ సహాయంతో మామిడి తోటలో ఉరివేసుకున్నట్లు సుబ్బరాజు అనే వ్యక్తి సమాచారం అందించాడు. పోలీసులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సి నగర్‌లో బుధవారం ఇటీవల మృతిచెందిన మేకల సురేందర్‌రెడ్డి కుటుంబానికి సన్‌రైజ్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు. రామంతాపూర్‌కు చెందిన మేకల సురేందర్‌రెడ్డి ఒకంపెనీలో గుమస్తాగా పనిచేస్తుండగా అనారోగ్యంతో గత నెల మృతిచెందాడు. భర్త మరణంతో అతని భార్య మేకల శిరీష తన ఇద్దరు పిల్లలను పోషించడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈమేరకు సన్‌రైజ్ ట్రస్టు సభ్యులు సోమయ్యను ఆశ్రయించగా ఆమెకు ట్రస్టు ద్వారా రూ.10,000లను ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో బి.సోమయ్య, ఎ.వీరారెడ్డి, ఎం.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు దుర్గామాత మండపాలు సిద్ధం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** గురువారం నుంచి ప్రారంభం కానున్న దసరా శ్రీదేవిశరన్నవరాత్రి ఉత్సవాలకు దుర్గామాత మండపాలు సిద్ధం చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో బస్‌టెర్మినల్ సమీపంలో గోల్డెన్‌యూత్, గురుకుల్ మైదానంలో శ్రీభవాని నవరాత్రి ఉత్సవ సమితి, ఎదులాబాద్ రోడ్డు నాగులమ్మ వద్ద ముత్యాలుయాదవ్, మున్సిపల్ కార్యాలయం మండపంలో, ఎన్ఎఫ్‌సీనగర్, కొండాపూర్, ఎదులాబాద్, చౌదరిగూడ తదితర కాలనీల్లో దుర్గామాత మండపాలను ఏర్పాటు చేశారు. వివిధ ఆకృతులతో మండపాలను భారీ సెట్టింగులతో ఆకర్షణీయంగా ఏర్పాటు ఎదులాబాద్‌రోడ్డులో దేవతామూర్తుల లైటింగ్ స్వాగత తోరణాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మండపాలలో గురువారం ఉదయం, సాయంత్రం దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించేందుకు నిర్వహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఘణాపూర్, జోడిమెట్ల, మేడిపల్లిల నుంచి అమ్మవారి విగ్రహాలను కొనుగోలు చేసి రెండు, మూడు రోజుల ముందాగానే దుర్గామాత ఆగమాన్ కార్యక్రమాన్ని శోభాయాత్ర తరహాలో నిర్వహించారు.

## క్రీడల్లో యువత రాణించాలి

### -కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్‌రెడ్డి



క్రీడాకారులకు కరచాలనం చేసి క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి

**వికారాబాద్,అక్టోబర్ 02, ప్రభాతవార్త:** క్రీడారంగంలో మంచి అవకాశాలను యువత వినియోగించుకుని క్రీడల్లో యువత రాణించి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అర్థ. సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వికారాబాద్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్‌లో అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో ఆత్మీయ కరచాలనం చేసి టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, క్రికెట్ దిగ్గజాలైన సచిన్, యువరాజ్, కోహ్లి లాంటి వారు సైతం ఒకప్పుడు మామూలు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులేనని, కృషి పట్టుదలతో క్రికెట్‌లో రాణించి క్రీడా రంగానికే ఓవన్నె తెచ్చారని గుర్తు చేశారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో యువత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రెడ్యానాయక్, శ్రీనివాస్ ముదిరాజ్, టోర్నమెంట్ నిర్వాహకులు, వివిధ పాఠశాలలకు చెందిన పీఈటీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ డైరెక్టర్ కిషన్‌నాయక్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**వికారాబాద్,అక్టోబర్ 02, ప్రభాతవార్త:** డీసీసీబీ డైరెక్టర్ గా నియమితులైన నేనావత్ కిషన్‌నాయక్ ను బుధవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, పీఏసీఎస్ చైర్మన్‌గా అపార అనుభవం ఉన్న కిషన్ నాయక్ ను డీసీసీబీ డైరెక్టర్ గా నియమించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అనుభవించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముత్తహర్‌షరీఫ్, కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి, మురళి, నాయకులు రెడ్యానాయక్, శ్రీనివాస్ ముదిరాజ్, నరేందర్ పాల్గొన్నారు.



కిషన్‌నాయక్ ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డిఆర్‌ఓ హరిప్రియ,పాల్గొన్న అధికారులు,సిబ్బంది



మోత్కుపల్లిలో మహత్మగాంధీ జయంతి వేడుకల సందర్బంగా ఆయన చిత్ర పట్టానికి పూలమాల వేసి నివాళులు ఆర్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి



గాంధీజీకి నివాళులర్పిస్తున్న దృశ్యం



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

# మహాత్ముని త్యాగం మరవలేం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 2, ప్రభాతవార్త** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్బంగ ఆయన చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ పూల మాల వేసి ఘనంగ నివాళులు అర్పించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని డిఆర్‌ఓ హరిప్రియతో పాటు పలువురు అధికారులు,సిబ్బంది పాల్గొని ఘనంగ నివాళులు అర్పించారు. దేశం కోసం చేసిన మహనీయులు జాతిపిత మహాత్మాగాంధీ చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఆర్‌ఓ హరిప్రియ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీధర్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ పి.సుధాకర్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి,డిప్యూటీ కలెక్టర్ కంటె వీణ, కలెక్టరేట్ ఎఒ రాంమోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్‌లో..**

**కడ్తాల్,అక్టోబరు 02 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్



గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

గాంధీజీ ఆశయాలు, ఆలోచనలను అమలు చేసి చూపించారని ఆ దిశలోనే చేసిన పోరాటానికి తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్, కడ్తాల్ సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ జడ్పీటిసి దశరథ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆమనగల్ సింగిల్‌విండో ఛైర్మన్ వెంకటేష్ గుప్తా, కడ్తాల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ జడ్పీటిసి దశరథ్‌నాయక్‌లు హాజరై గాంధీజీకి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీవైస్ ఎంపిపి ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రామ కృష్ణ, మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, దోనాదుల మహేష్, మాజీ సర్పంచ్ బిక్యానాయక్, గూడూరు భాస్కర్‌రెడ్డి, చేగూరి వెంకటేష్, పాలాది ఆంజనేయులు, సత్యం, మల్లప్ప, సిహెచ్ మల్లేష్, పూల మహేష్, శ్రీను, అశోక్‌రెడ్డి, మహెందర్‌రెడ్డి, గురిగిళ్ల లక్ష్మయ్య, సత్యనారాయణ, రవి, శేఖర్, వీరేష్, సాయి, వంశీ, కిరణ్, రమేష్, శరత్, లాయక్ అలీ పాల్గొన్నారు.

**కోట్‌పల్లిలో..**

**కోట్‌పల్లి,అక్టోబరు 02 ,ప్రభాతవార్త;** దేశ స్వాతంత్రం కోసం మహత్మ గాంధీ చేసిన త్యాగాలను కృషిని ఎవ్వరు మరవలేరని మోత్కుపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అయన చిత్ర పట్టానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈకార్యక్రమంలో మోత్కుపల్లి మాజీ ఉప సర్పంచు సురేష్, కారబార్ అశోక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, అంగాన్‌వాడీ కార్యకర్త అనిత, అశావర్కుర్లు రత్నమ్మ, వినోద, తదితరులు పాల్గొన్నారు,

**పట్టుదలతో పని చేస్తేనే ప్రగతి సాధ్యం**

**కడ్తాల్,అక్టోబరు 02 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీల



మాజీ ప్రజాప్రతినిధులను సన్మానించిన దృశ్యం

అభివృద్ధి, సంక్షేమం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులపైనే ఆధారపడి ఉందని స్థానిక ఎమ్మెల్యేపై కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని కడ్తాల్ గ్రామ పంచాయతీ గాంధీజీ విగ్రహ కూడలిలో ప్రత్యేక అధికారిని సుజాత అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక అధికారిని పద్మ, కౌశిక్, తరుణ్, తివారీ టిఎస్‌ఐఆర్డి అధ్యాపకులు అనిల్‌కుమార్, కన్నయ్య, విద్యులత, డిఎల్‌పిఓ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీసింగ్, ఛైర్మన్ గంప వెంకటేష్, ఉపసర్పంచ్‌లు రామకృష్ణ, జంగారెడ్డి, మాజీ వార్డు సభ్యులు మల్లప్ప, రవిందర్‌రెడ్డి, లింగప్ప, నరసింహ, బిక్షపతి, రామచంద్రయ్య, క్యామ ఎట్టప్ప, దీపికారెడ్డి, అశోక్, నరెందర్‌రెడ్డి, అంజమ్‌బేగం, గ్రామ పెద్దలు ఆంజనేయులు, లాయక్ అలీ, రాఘవేందర్, వెంకటయ్యగౌడ్, దాసు, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఎన్ఐఆ ర్డిపిఆర్ ప్రతినిధి సింగ్ పాల్గొన్నారు.

**గాంధీకి ఘన నివాళి**

**మేడ్చల్, అక్టోబర్ 2. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన విగ్రహనికి నాయ కులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, గణేష్, స్వామి యాదవ్, దేవ కో ఆప్షన్ సభ్యులు నవీన్‌రెడ్డి, అలీ, నాయకులు నర్సింహరెడ్డి, మధుకర్ యాదవ్, మల్లేష్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం**

**కొడంగల్,అక్టోబర్ 2ప్రభాతవార్త** కొడంగల్ మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మెన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి,మున్సిపల్ వైస్‌చైర్మెన్ ఉషారాజేందర్‌లు అన్నారు.గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్ధానిక మున్సిపల్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటాలనికి పూలమాలలు వేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.అనంతరం



గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ పాలకవర్గ సభ్యులు

పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన శానిటేషన్ సిబ్బందిని మున్సిపల్ చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ ఉషారాజేందర్,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్,మున్సిపల్ కౌన్సిలర్‌లు శాలువాలతో సన్మానించారు.ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తుండం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇంజనీర్ భరత్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి**

**షాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మాగాంధీ, భారతదేశ రెండవ ప్రధాని భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను ఆ పార్టీల నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చందన్‌వెల్లి గ్రామంలో మహాత్ముని విగ్రహనికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు దేశాభివృద్ధికి వేసిన పునాదితోనే దేశం నేడు ముందుకు సాగుతుందన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోదామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచులు ఖాజామియా పటేల్, శేఖర్‌రెడ్డి, విట్టు పంతులు, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి, సుభాష్‌రెడ్డి, శేఖర్, గోపాల్, సత్తయ్య, రాఘవచారి, మహ్మద్ బురాన్, శ్రీరాములు, సత్యం రఫీ, దయాకర్ తదితరులు ఉన్నారు.

**షాబాద్‌లో**

షాబాద్‌లో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వారి చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాంతియుతంగా దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మాగాంధీ, దేశ అభివృద్ధికి పునాదులు వేసి నేటికి ఆ ఫలితాలు అందేవిధంగా చేసిన మాజీ ప్రధానమంత్రి బహదూర్ శాస్త్రిలను ఆదర్శంగా తీసుకుని ముందుకు పోదామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు తమ్మలి రవీందర్, జడల రాజేందర్‌గౌడ్, వెంకట్‌యాదవ్, ఆశోక్, రాహుల్‌గుప్తా, సాయిరాం, అన్వర్,అస్మత్, భీమ్సేన్‌రెడ్డి, రమేష్, రామస్వామి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**స్వాతంత్ర పోరాటంలో మహాత్ముడి పాత్ర కీలకం**

**కొడంగల్,అక్టోబర్ 2ప్రభాతవార్త**

స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీజీ కీలక పాత్ర పోషించి స్వాతంత్రాన్ని సిద్దించారని మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు.గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్ధానిక వడ్డర్‌గల్లీలో గాంధీ విగ్రహనికి మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,లయన్స్‌క్లబ్



పారిశుద్ధ్య కార్మికుడిని సన్మానిస్తున్న దృశ్యం

సెక్రటరీ కట్కం శివకుమార్‌గుప్త,కేవీ.రాజేందర్,చిదిరి వినోద్,ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కొత్త ఎల్లయ్య,అన్నారం మురళి తదితరులు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.అనంతరం స్ధానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్‌లను పంపిణీ చేసి మాట్లాడారు.( అంతకుముందు స్ధానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ ఉషారాణి,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్,మున్సిపల్ కౌన్సిలర్‌లు గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, మునీర్,భీంరాజ్,అశోక్‌కుమార్ కల్కర్ణి,ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తదతరులు పాల్గొన్నారు.

**కొడంగల్ మండల పరిధిలో ...**

గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని హస్నాబాద్,రుద్రారం, రావులపల్లి తదితర గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఆయా గ్రామాలో్ల పంచాయతీ కార్యదర్శులు,మాజీ ప్రజాప్రతినిధులు గాంధీజీ చిత్రపటాలు,విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.



బార్వాద్ గ్రామంలో గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ డ్యానియెల్

## వచ్చే ఆర్థిక సంవత్సరం పనులపై ప్రణాళిక : ఎంపీడీఓ

**కోట్‌పల్లి,అక్టోబరు 02 ,ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో బుధవారం నాడు వచ్చే ఆర్థిక సంత్సరానికి జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో భాగంగా పనులపై ప్రణాళిక చేసి గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్బంగా గ్రామ సభకు ఎంపీడీఓ డ్యానియెల్ హాజరై వారు మాట్లాడుతూ.గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వారా వచ్చే పనులను ప్రణాళిక చేసి రైతులకు పనులపై అవగాహన కల్పించడం జరిగిందని వారు పేర్కొన్నారు,ఈకార్యక్రమంలో ఏపీఓ ఏలిష, మిషన్ భగీరథ ఏఈ వేణుమాదవ్, పంచాయతీ కార్యదర్శి మసియెద్దిన్, ఉపాధిహహామి టెక్నికల్ అసిస్టెంట్ హరిప్రసాద్, పీల్డ్ అసిస్టెంట్ అనంతయ్య, మాజీ ఎంపీటీసీ నర్సింహరెడ్డి,

## మనాలి విహారయాత్రలో విషాదం

### డాక్టర్ లాల్‌కుమార్ గుండెపోటుతో మృతి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 02) :** కోవిడ్-19 సమయంలో షాద్‌నగర్ ప్రాంతంలో ఎంతో మందికి వైద్య సేవలు అందించి ప్రజల ప్రాణాలను కాపాడిన డాక్టర్ లాల్ కుమార్ గుండెపోటుతో మరణించడంతో విషాదం అలుముకుంది. మనాలి విహారయాత్రలో ఉన్న షాద్‌నగర్ పట్టణానికి చెందిన మ్యాగ్న ఆసుపత్రి డాక్టర్ కె. లాల్ కుమార్ బుధవారం పర్వతారోహణ (ట్రెక్కింగ్) చేస్తున్న సమయంలో గుండెపోటు రావడంతో అక్కడే మృత్యువాతపడ్డట్లు తోటి వైద్యులు తెలిపారు. లాల్‌కుమార్ మృతిపట్ల ఎమ్మెల్యే శంకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అదేవిధంగా పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కూడా సంతాపం ప్రకటించింది. కొద్దిరోజుల క్రితం ఎంబీబీఎస్ చదువుకున్న పాత స్నేహితులతో మనాలి విహారయాత్రను కొనసాగిస్తున్నారు. ఇందులో షాద్‌నగర్‌కు చెందిన లాల్‌కుమార్ కూడా వెళ్లారు.

### ఖాలేద్ భాయ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 02) :** కాంగ్రెస్ నాయకులు, చౌలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ నుస్రత్ బేగం ఖాలేద్ తల్లి అప్సర్ ఉన్నిసా బేగం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, జర్నలిస్టు కేపీ, రాఘవేందర్ గౌడ్ తదితరులు ఖాలేద్‌ను పరామర్శించారు. ఖాలేద్ కుటుంబ సభ్యులను మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, లయిక్ పటేల్, అత్తర్, గౌస్‌లు పరామర్శించారు. అప్సర్ ఉన్నిసా బేగం మృతదేహం వద్ద మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ నివాళులర్పించారు.

## చోరీ కేసును ఛేదించిన పోలీసులకు సన్మానాలు

**శామీర్‌పేట, అక్టోబరు 2, ప్రభాతవార్త**

జగ్గంగూడ గ్రామంలో ఇటీవల జరిగిన చోరీ కేసును నాలుగు రోజుల్లో ఛేధించిన శామీర్‌పేట సిఐ శ్రీనాథ్‌ను, డిఐ గంగాధర్‌లను, ఎస్ఐ పర్శురామ్‌లను జగ్గంగూడ గ్రామ మాజీ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, పలువురు గ్రామ పెద్దలు పాల్గొని వారిని సన్మానించి అభినందించారు. బుధవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ గ్రామంలో ఇటీవల వృద్దురాలు చెవ్వ రాములమ్మపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడి ఆమె ఒంటిపై ఉన్న బంగారు,వెండి ఆభరణాలు చోరీ చేసి పారిపోయిన దొంగలను నాలుగు రోజుల్లో పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపటం వాటిని రికవరీ చేసి చోరీ కేసును ఛేదించిన సిఐ శ్రీనాథ్‌ను, డిఐ గంగాధర్‌ను వారు అభినందించి సన్మానించి సత్కరించారు. దీనిలో మాజీ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు మాజీ ఉపసర్పంచు బుద్ది శ్రీనివాస్, మాజీ వార్డుసభ్యులు, గ్రామపెద్దలు నాగరాజు, భూపాల్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, విష్ణురెడ్డి, సుమలత, సాయిబాబు, ధర్మరెడ్డి,బాల్‌రెడ్డి, నాగరాజు, కృష్ణారెడ్డి, కృష్ణ, మహంకాళి, గ్రామ మహిళలు,పలువురు పాల్గొన్నారు. జగ్గంగూడ,సంపన్‌బోల్ గ్రామాల్లో దొంగతనాల విషయంపై శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వారికి అద్దెకు ఇళ్లు ఇవ్వరాదని, వివరాలు తీసుకుని ఇవ్వాలన్నారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిన ఉన్నా అవి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సిసి కెమెరాలు నిర్వాహణ కూడ కీలకమన్నారు. నాలుగు రోజుల్లో రాములమ్మ చోరీ కేసును పోలీసులుగ ఛేధించటం జరిగిందన్నారు. గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు దాతలుగ ముందుకు రావాల్సిన అవసరం ఉందని, ప్రజల్లోనూ చైతన్యం అవసరమన్నారు. సిసి కెమెరాలు ఉంటే చోరీలు అంటూ జరగవని, జరిగినా దొంగలను త్వరగా పట్టుకోవటానికి సులభం అవుతుందని సిఐ శ్రీనాథ్ పేర్కొన్నారు. సిసి కెమెరాలు గ్రామాలకు కాపలా నిఘాల పనిచేస్తాయని ఆయన స్పష్టం చేశారు.

## జిల్లాలో డిఎస్‌సి-2024 సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం..డిఇఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 2, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో డిఎస్‌సి-2024 సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. బుధవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని మల్కాజ్‌గిరి బాలుర పాఠశాలలో డిఎస్‌సి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైనట్లు మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పేర్కొన్నారు. ఎస్‌జిటి 1:3అభ్యర్థులు 105కు గాను 30మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఈ రోజు హాజరైనట్లు డిఇఓ పేర్కొన్నారు. స్కూల్ అసిస్టెంట్ 1:3 జాబితా వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు తెలిపారు. ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈ నెల 5వ తేదీ వరకు కొనసాగుతుందని ఆమె తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు 2సెట్ల జిరాక్స్ సర్టిఫికెట్స్‌తో గెజిటెడ్ ఆఫీసర్ సంతకాలతో అభ్యర్థులు హాజరు కావాలని డిఇఓ విజయకుమారి సూచించారు.

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు సిటిజన్ క్లబ్ ముస్తాబు

**కొడంగల్,అక్టోబర్ 2ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని సిటిజన్ క్లబ్‌ఆవరణలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాటు చేస్తున్నట్లు సనాతన ధర్మ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కొత్రికె లక్ష్మీనారాయణగుప్త తెలిపారు.ఈ మేరకు బుధవారం సిటిజన్ క్లబ్ ఆవరణలో దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మెన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు పట్టణంలోని స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉన్న సిటిజన్ కక్లబ్ ప్రాంగణంలో దసరా దేవి నవరాత్రుల సందర్బంగా దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టంచనున్నట్లు తెలిపారు.ఈనెల 3న గురువారం సాయంత్రం నుంచి 12వ తేది వరకు అమ్మవారికి భక్తిశ్రద్దలతో నిత్య పూజా కార్యక్రమాలతోపాటు సాంస్క్రృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.దసరా నవరాత్రి ఉత్సవాల్లో హైందవ సోదరులు పాల్గొనాలని కోరారు.అంతకుముందు సనాతన ధర్మ పరిరక్షణ కొడంగల్ శాఖ అద్వర్యంలో గౌరవ అధ్యక్షులు మున్సిపల్ చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి అద్వర్యంలో కమిటీ అధ్యక్షులుగా కొత్రికె లక్ష్మీనారాయణగుప్త,ప్రధాన కార్యదర్శిగా విశ్రాంత ఉపాద్యాయులు రాధాకృష్ణ,మారటరాజు,ఉపాధ్యక్షులుగా ప్రవీణ్‌లతో పాటు సభ్యులుగా 25 మందిని ఎన్నుకున్నారు.

## మహిళలకు ఆర్థిక చేయూత

**బొంరాస్‌పేట్,అక్టోబర్ 2ప్రభాతవార్త** కిసాన్ బంద్ వారి సహకారంతో కుటుంబ పెద్దలను కోల్పోయిన బొంరాస్‌పేట్ గ్రామానికి చెందిన అరుణ, భాగ్యమ్మ,కార్తికేయ సిద్దు రెండు కుటుంబాలకు రూ.12వేలు ఆర్థిక సహాయాన్ని తెలంగాణా విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ అందజేశారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు గత 12 సంవత్సరాలుగా ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా అనేక మంది రైతు ఆత్మహత్యల కుటుంబాలకు ఒంటరి మహిళలకు తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు వారి జీవనోపాధికి సంభదించిన పనిముట్లతో పాటు ఆర్థిక భరోసాను దాతల సహకారంతో సేవలను అందిస్తున్నామని అన్నారు కార్యక్రమంలో విద్యావం తుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్,కన్వీనర్ గౌరారం గోపాల్,కార్యదర్శి అనిల్,శ్రీహరిరెడ్డి,కాశీపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు

**షాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను షాబాద్ మండల కేంద్రంలో రామాలయంలో మహిళలు బతుకమ్మ సంబురాలు ధూంధాంగా బుధవారం జరుపుకున్నారు. మహిళలు రంగురంగు పువ్వులతో తీరొక్క బతుకమ్మలను పెర్చుకుని పాటలు పాడుకుంటూ ఆటలు ఆడారు.



బతుకమ్మలతో మహిళలు